క్లుప్తంగా

శ్రీ మద్దిలేటి స్వామికి ప్రత్యేక పూజలు

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం శివారులో వెలసిన శ్రీలక్ష్మీ గణమద్దిలేటి నరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి, అమ్మ వార్లను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తుల నుంచి వివిధ సేవల ద్వారా రూ.5,35,560 ఆదాయం వచ్చినట్లు ఈఓ పాండు రంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు తెలిపారు. అలాగే ఏడాదికి సంబంధించి స్వామి, అమ్మవార్లకు భక్తులు సమర్పించే తలనీలాల వేలం పాటలు ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఈఓ, చైర్మన్ వెల్లడించారు.

ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు మరో అవకాశం

కోవెలకుంట్ల: గత రెండు సంవత్సరాల్లో వివిధ కారణాలతో పరీక్షలు రాయలేకపోయినా, ఫెయిల్ అయిన విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు కోవెలకుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలేటిస్వామి తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు 2024లో జరిగే పరీక్షలు రాసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. విద్యార్థులు ఈ నెల 5వ తేదీలోపు కళాశాలలో సంప్రదించి వివరాలు తెలియజేయాలని సూచించారు.

రీసర్వేకు రైతులు సహకరించాలి

కొలిమిగుండ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కనకాద్రిపల్లిలోని శివాలయం ఆవరణలో శనివారం సర్పంచ్ శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ మాట్లాడారు. డ్రోన్‌లతో సర్వే పూర్తయిందని త్వరలోనే సర్వేయర్లు ఫీల్డ్ సర్వే నిర్వహిస్తారన్నారు. రైతుల సమక్షంలోనే రికార్డుల ఆధారంగా హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం భూముల్లో సరిహద్దు రాళ్లు పాతించి, రైతులకు హక్కు పత్రాలు అందిస్తామన్నారు.

సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి



పాడి రైతులకు చెక్కు అందజేస్తున్న మేనేజర్ మధుసూదన్‌బాబు

బనగానపల్లెరూరల్: ప్రభుత్వ రంగసంస్థ విజయ డయిరీ పాడి రైతుల సంక్షేమ కోసం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బనగానపల్లె యూనిట్ మేనేజర్ పీవీ మధుసూదన్‌బాబు సూచించారు. శనివారం మండంలోని అప్పలాపురం గ్రామానికి చెందిన కె.సుధాకర్‌రెడ్డి, జీ ప్రసాద్,ఎ స్ ఇదుర్‌సా పాడిగేదేల కొనుగోలుకు సంబంధించి 20 శాతం సబ్సిడీ మొత్తం రూ.44,500 చెక్కులను మేనేజర్ వారికి అందజేశారు.

ఓటర్ల జాబితా పకడ్బందీగా ఉండాలి



మాట్లాడుతున్న ఈఆర్‌ఓ కామేశ్వరరావు

బనగానపల్లె: ఓటర్ జాబితా పకడ్బందీగా రూపొందించాలని బనగానపల్లె నియోజకవర్గ ఎన్నికల అధికారి(ఈఆర్‌ఓ) కామేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక పొదుపు భవనంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫారం–6 ఓటు నమో దు, ఫారం–7లో చనిపోయినవారి తొలగింపు, ఫారం–8లో తప్పుడు పేర్లు, మార్పు స్పష్టంగా ఉండాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ పవన్ కుమార్‌రెడ్డి, తహసీల్దార్లు పుష్పకుమారి,ఆల్‌ఫ్రెడ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లికార్జునరావు వీఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం దహనం

ప్యాపిలి: మండల పరిధిలోని కొమ్మేమర్రి గ్రామ శివారులో శనివారం వడ్డే వెంకటస్వామికి చెందిన ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలి యని వ్యక్తులు దహనం చేశారు. కొమ్మేమర్రికి చెందిన వెంకటస్వామి పొలానికి తన స్పెండర్ బైక్‌పై వెళ్లాడు. వాహనాన్ని పొలం సమీపాన పెట్టి వెళ్లాడు. ద్విచక్రవాహనం మంటల్లో కాలిపోవడాన్ని గమనించాడు. అప్పటికే వాహనం కాలిబూడిదైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నామినీ పేరు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

బనగానపల్లె రూరల్ : ప్రభుత్వ పెన్షన్‌దారులు తమ రికార్డుల్లో నామినీ పేరును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పెన్షనర్ల సంఘం బనగానపల్లె డివిజన్ అధ్యక్షుడు ఐఎస్ పక్కీరారెడ్డి, సెక్రటరీ శంకర్‌రెడ్డిలు శనివారం పేర్కొన్నారు. నామినీ పేరు లేక పోతే భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్‌పై కుటుంబ సభ్యులు ఇబ్బంది ఎదుర్కొంటారన్నారు. పెన్షనర్లు స్థానిక కార్యాలయంలో సంప్రదిస్తే ఫారాలతో పాటు ఇతర వివరాలు తెలియజేస్తామన్నారు.



డోన్ కొట్లవారిపల్లెలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



డోన్‌పాత బస్‌స్టాండ్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం



వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బేతంచెర్ల: ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

డోన్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. వైఎస్‌ఆర్ ప్రజలకు చేసిన సేవలు, అమలు పరిచిన పథకాలు పేదల జీవితాలలో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ, ఉచితవిద్యుత్, 108 అంబులెన్స్ లాంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆసుపత్రుల్లో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వైఎస్‌ఆర్ అభిమానులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

మంత్రి బుగ్గన స్వగృహంలో...

డోన్‌లోని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో వైఎస్‌ఆర్ చిత్ర పటానికి రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్, కౌన్సిలర్ దినేష్‌గౌడ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్‌ఆర్ ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా శ్రీరాములు గుర్తు చేశారు.

వైఎస్‌ఆర్ సర్కిల్‌లో...

దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు ఎద్దుపెంట క్రిష్టారెడ్డి, పెద్దయ్య, వెంకటేష్, ఓబులేసు, రామదాసు, సుంకన్న, కోఆప్షన్ సభ్యులు పాతపేట రఫీ, డీలర్ క్రిష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కొట్ల వారి పల్లెలో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్, కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, ఆర్ట్ రమణ, సుంకన్న, మహేశ్వరెడ్డి, నాయకులు లక్ష్మిరెడ్డి, మహేంద్రనాయుడు, భాస్కర్, రాజు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

అన్నదానం

డోన్ : వైఎస్‌ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక పాతబస్టాండ్, గుత్తిరోడ్డులోని అమ్మ హోటల్ సర్కిల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్, కోఆప్షన్ సభ్యుడు రఫీ, కౌన్సిలర్ మల్లికార్జున రెడ్డి, క్రిస్టియన్ జేఏసీ నాయకులు ఆదాం, ప్రవీణ్‌కుమార్, జాన్సన్‌బాబు, ఇర్మియా, పాస్టర్ ప్రవీణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్, కొమ్ము రవి, కౌన్సిలర్ దినేష్‌గౌడ్, మహేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు సేవలు అందించారని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను మండలంలోని వైఎస్సార్‌సీపీ అభిమానులు నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ కార్యాలయం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు శేషారెడ్డి హైస్కూలు ఎదురుగా ఉన్న వైఎస్‌ఆర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఖాజా, సలీం, అజామ్ బాషా, మునిస్వామి, కిరణ్, హరి, సంధానీ బాషా, నాగరాజు, రామనాయుడు, నడ్డి శ్రీను, భాస్కర్, సాయి కిరన్, మధు సూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్యాపిలి: మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో శనివారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎంపీటీసీ జయరామయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు రామానాయుడు, బాషా, హుసేన్‌పీరా, చంద్రమౌళి శెట్టి, రెవనూర్ బాష తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్యాపిలి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన అప్పట్లో స్వర్ణయుగాన్ని తలపించిందని జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొండయ్య, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మద్దయ్య, సంజీవ రెడ్డి, పర్వతం వాసురెడ్డి, బోరెడ్డి రఘు, రామకృష్ణ, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెచప్పుడు.. వైఎస్సార్

కోవెలకుంట్ల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల గుండె చప్పుడని వక్తలు కొనియాడారు. వైఎస్సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం కోవెలకుంట్ల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో పవన్ ఏజెన్సీ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, 108, 104, ఫీజు రీఇంబర్స్‌మెంట్, రుణ మాఫీ, తదితర బృహత్తర పథకాలు ప్రవేశపెట్టి వైఎస్‌ఆర్ ఘనత చాటారని సేవలను కొనియాడారు. అలాగే ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎల్వీ సుధాకర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, లోకేశ్వరరెడ్డి, అబ్రహం, మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శంకరయ్య, బాలమద్దిలేటి ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గజ్జెలరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కామని మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సంజామల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రం సంజామలతో పాటు నొస్సం, ముక్కమల్ల, ఆకుమల్ల, పేరుసోముల తదితర గ్రామాలలో ఘనంగా వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంజామలలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో, నొస్సంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ముక్కమల్లలో మాజీ సర్పంచ్ పోచా వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో, ఆకుమల్ల గ్రామంలో సొసైటి బ్యాంకు చైర్మన్ గౌరిగారి నాగేశ్వర్ రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పార్టీ శ్రేణులు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బనగానపల్లెరూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబులరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని మార్కెట్‌యార్డు సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు కాటసాని ఓబులరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం కాటసాని ఓబులరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో అమలు చేసిన ఆరోగ్యశ్రీ, 108తో పాటు ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. కార్యక్రమంలో అవుకు, బనగానపల్లె వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు కాటసాని తిరుపాల్‌రెడ్డి, గుండం నాగేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు అబ్దుల్‌ఫైజ్, నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, చంద్రకళాధర్ రెడ్డి, తోటబుచ్చిరెడ్డి, శివరామిరెడ్డి, సురేష్, జీటి వెంకట్రామిరెడ్డి, సురేష్, రోబో, విజయ్ గౌడ్, లియాఖత్, సాజీద్‌అలీ, సబ్దర్ హుస్సేన్, కంబగిరి, దస్తగిరి, మహబూబ్‌వలి, అంబటి రవికుమార్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కిశోర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పలుకూరు గ్రామంలో శనివారం ఆయన స్వగృహంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్ చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గుండంభాస్కర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కాటసాని పుల్లారెడ్డి, వడ్డె వెంకటేష్ జగదీశ్వరరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అవుకు: మండల కేంద్రం అవుకుతోపాటు గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ యువ నాయకులు చల్లా చైతన్య రెడ్డి, చల్లా చరణ్ రెడ్డిలతో కలిసి జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. అలాగే వైఎస్సార్ అభిమానులు, చల్లా కుటుంబ అనుచరులు అంబేడ్కర్ కాలనీలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు.



బేతంచెర్లలో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు



బనగానపల్లెలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పిస్తున్న కాటసాని ఓబులరెడ్డి. వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు

వైఎస్సార్ పాలన స్వర్ణయగం లాంటిది

కొలిమిగుండ్ల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన గుప్తుల కాలం నాటి స్వర్ణయుగాన్ని మరిపించేలా కొనసాగించారని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కొనియాడారు. శనివారం కొలిమిగుండ్లలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటసాని ప్రసాద్‌రెడ్డి, రామ్‌కో ప్రాజెక్ట్ హెడ్ రెడ్డినాగరాజు, ప్రెసిడెంట్ రామరాజు, పార్టీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి తదితర నాయకులు వైఎస్సార్ చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జెడ్పీచైర్మన్ మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని నమ్మి రైతులకు గుర్తింపు తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్‌కే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో రామ్‌కో జనరల్ మేనేజర్ రవికుమార్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, హనుమంతుగుండం సొసైటీ అధ్యక్షుడు మూల ఈశ్వరరెడ్డి, నాయకులు పులి ప్రకాష్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, తోట మల్లేశ్వర రెడ్డి, పెద్దిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోవెలకుంట్లలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు



బనగానపల్లెలో ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న, కాటసాని ఓబులరెడ్డి

దుబాయిలో వైఎస్సార్ వర్ధంతి

ప్యాపిలి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని దుబాయిలోనూ నిర్వహించారు. ప్యాపిలి మండలం నల్లమేకలపల్లి గ్రామానికి చెందిన కోటేశ్వర్ రెడ్డి దుబాయిలో పని చేస్తున్నాడు. శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా తన మిత్రులతో కలసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పిస్తున్న చల్లా శ్రీలక్ష్మీ



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గుండం సూర్యప్రకాష్ రెడ్డి



వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి



సిమెంట్ నగర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి

వివాహ వేడుకకు హాజరైన మంత్రి బుగ్గన



వరుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి బుగ్గన

బేతంచెర్ల: పట్టణానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, మద్దిలేటి స్వామి ఆలయ మాజీ చైర్మన్ లక్ష్మిరెడ్డి, హైమావతి దంపతుల కుమారుడు లోకేశ్వర్ రెడ్డి, చైతన్య లక్ష్మి వివాహం ఆదివారం జరగనుంది. ఈ మేరకు శనివారం ముహుర్త కార్యక్రమానికి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థ సారథిరెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి హాజరై వరుడు లోకేశ్వర్‌రెడ్డికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

తొళ్లమడుగులో కొత్త పింఛన్‌ల పంపిణీ



వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ రాజారెడ్డి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని తోళ్లమడుగు గ్రామ సచివాలయంలో కొత్తగా మంజూరైన పింఛన్‌లను సర్పంచ్ మొలక రాజారెడ్డి శనివారం పంపిణీ చేశారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ తారతమ్యం లేకుండా ప్రభుత్వం పింఛన్‌లు మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

కొత్త పింఛన్ల పంపిణీ

సంజామల: మండల కేంద్రం సంజామల సచివాలయంలో శనివారం నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి పింఛన్ అందజేశారు. ఎంపీడీఓ నాగకుమార్, ఏపీఓ ప్రకాష్ రావు, పంచాయతీ కార్యదర్శి గోపీనాథ్‌తో కలిసిన లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందజేసిన గుండం అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.

కోవెలకుంట్ల: మండలంలోని లింగాల గ్రామంలో కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు శనివారం గ్రామ సర్పంచ్ వెంకటసుబ్బమ్మ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గ్రామంలో 141 పాత ఫించన్లు ఉండగా కొత్తగా ఆరు ఫించన్లు మంజూరు కావడంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు డీవీ శేషిరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

కర్నూలుకు వెళ్లి పింఛన్ అందజేత

బేతంచెర్ల: మండలంలోని ఆయా గ్రామాల్లో సెప్టెంబర్ నెలకు సంబంధించి పింఛన్లను వలంటీర్లు పంపిణీ చేస్తున్నారు. అనారోగ్యం తదితర సమస్యల మూలంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న లబ్ధిదారులకు సైతం వలంటీర్లు అక్కడికి వెళ్లి పింఛన్ సొమ్ము అందజేస్తున్నారు. పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలోని వృద్ధురాలు కుర్వ పద్మావతి గుండె జబ్బుతో కర్నూలు ఆసుపత్రిలోచికిత్స పొందుతుండగా వలంటీర్ అక్కడకు పింఛన్ సొమ్ము అందజేశాడు.



వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్

వైఎస్సార్ బీమా సాయం అందజేత

బేతంచెర్ల: పట్టణంలోని జంగాలపేట కాలనీకి చెందిన తోట నాగన్న(35) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు శనివారం వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాలనీ వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుమలేశ్వర్‌రెడ్డి, నిరంజన్, నాగరాజు, రామనాయుడు చేతుల మీదుగా వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10వేలను మృతుని భార్య లక్ష్మికి అందజేశారు.

రికార్డుల పరిశీలన

అవుకు: మండల కేంద్రం అవుకు–2, 3 రైతుభరోసా కేంద్రాలను శనివారం ఏఓ అబ్దుల్ హక్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం అందించే వ్యవసాయ పథకాలు పొందాలంటే పంటలను తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో వీఏఏలు ఉమాదేవి, రాజేష్ పాల్గొన్నారు. – మండల కేంద్రం అవుకులోని ఎంఎస్ నరసింహులు ఫర్టిలైజర్ దుకాణాన్ని ఏఓ అబ్దుల్ హక్ తనిఖీ చేశారు. స్టాక్ తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం గోడౌన్‌లోని ఎరువులను, మందులను పరిశీలించారు. ప్రభుత్వ ఆమోదం పొందిన ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గణిత దీప్తి పుస్తకాలు అందజేత

డోన్ రూరల్ : మండల పరిధిలోని యు.కొత్తపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం హెచ్ఎం చంద్రశేఖర్ చేతుల మీదుగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణిత దీప్తి పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీధర్‌కుమార్, నీరజ, రాంప్రసాద్, రఘునాథ్, భాస్కర్, రంగారెడ్డి, రఫిక్, సుధాకర్, సుబ్రహ్మణ్యం, శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబోతులకు ఘన నివాళి



ఎర్రబోతుల వెంకటరెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సోదరులు, నాయకులు

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దివంగత ఎర్రబోతుల వెంకటరెడ్డి మూడో వర్ధంతిని పురస్కరించుకుని శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఘన నివాళులర్పించారు. నాయినపల్లె–పెట్నికోట గ్రామాల మధ్య ఉన్న గుండుమల్లేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఎర్రబోతుల భారీ చిత్ర పటానికి ఆయన కుమారులు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఉదయ్‌భాస్కర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతు తమ కుటుంబంపై మండలంలోని నాయకులు, ప్రజలు చూపుతున్న అభిమానం వెలకట్టలేనిదన్నారు. గతంలో అధికారంలో లేక పోయినా మండలంలో దివంగత ఎర్రబోతుల వెంకట రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. 600 అడుగుల ఎత్తులో ఉన్న కొండమీదపల్లెకు తాగునీటి సౌకర్యం లేకపోతే బోరు వేసి ప్రజల దాహార్తి తీర్చారని గుర్తు చేశారు. మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తీసుకొచ్చారన్నారు. జాతీయ బ్యాంక్ లేక పోవడంతో స్టేట్ బ్యాంక్ బ్రాంచి ఏర్పాటు చేయించారని తెలిపారు. మండలంలో సాగునీటి వనరులు లేక పోవడంతో పెట్నికోట సమీపంలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి చెరువులను నింపాలనే ఆశయం ఉండేదన్నారు. ఆయన ఆశయం నేరవేర్చేందుకు తమ వంతు ప్రయత్నం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజలకు పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. ప్రముఖ కళాకారులతో ఏర్పాటు చేసిన సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు క్రిష్టారెడ్డి, నాయకులు మూల ఈశ్వరరెడ్డి, రామసుబ్బయ్య, సత్తిగారి రామిరెడ్డి, అంబటి చంద్రమోహన్‌రెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వరరెడ్డి, కొండారెడ్డి, అంబటి రామ్మోహన్‌రెడ్డి, ఈశ్వరయ్య, జయరామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్‌లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

డోన్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 తేదీ వరకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి శనివారం ఒక ప్రటనలో తెలిపారు. ఖోఖో, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు ఉంటాయన్నారు. క్రీడాకారులు గ్రామ, పట్టణ సచివాయాలలో తమ జట్టు పేరు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ క్రీడలలో గెలుపొందిన జట్లు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులు అవుతారని సూచించారు.